సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ
ఆదివారం | 7 | జూలై | 2024



నిత్య నిర్మలా గోవిందా..

కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరా స్వామి క్షేత్రం శనివారం గోవింద నామస్మరణతో మార్మోగింది. వేలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.


8లో



ప'దొండ'య్ సాగుకు..

సంప్రదాయంగా పండించే వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారిస్తే రైతులు దండిగా లాభాలు పొందవచ్చు. ఇటీవల పలువురు దొండ సాగు వైపు మళ్లుతున్నారు.

డెల్టాలకు 11,920 క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టా కాలువలకు శనివారం 11,920 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 3 వేలు, సెంట్రల్ 2,420, పశ్చిమ డెల్టాకు 6,500 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.90 అడుగులకు చేరింది.

కొబ్బరికి నిబంధనల కొర్రీ

- రేపటి నుంచి కొనుగోలు కేంద్రాలు
- నాఫెడ్ వస్తున్నా పెరగని ధర
- స్థానిక కొబ్బరి కొంటేనే రైతులకు మేలు



నాఫెడ్ కేంద్రంలో ఎండు కొబ్బరి



అంబాజీపేట మార్కెట్ యార్డులో కొబ్బరిని పరిశీలిస్తున్న నాఫెడ్ అధికారులు (ఫైల్)

సాక్షి, అమలాపురం/అంబాజీపేట: కొబ్బరి కొనుగోలుకు సోమవారం నుంచి నాఫెడ్ కేంద్రాలు తెరుచుకోనున్నాయి. ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారంటే సహజంగా బహిరంగ మార్కెట్‌లో కొబ్బరి ఉత్పత్తుల ధరలు పెరగడం పరిపాటి. ఈ సారి మాత్రం ఆ పరిస్థితి లేదు. స్థానిక కొబ్బరిని నిబంధనల పేరుతో కొనుగోలు చేయకపోవడమే దీనికి కారణం. ఇదే అవకాశంగా దళారులు ఇతర రాష్ట్రాల నుంచి కొబ్బరి తేవడంతో ఇక్కడి మార్కెట్లో ధరల పెరుగుదల లేకుండా పోయింది.

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 1.80 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగు జరుగుతోంది. సగటున ఎకరాకు 7 వేల కొబ్బరికాయలు చొప్పున 126 కోట్ల కాయలు దిగుబడిగా వస్తోందని అంచనా. వస్తున్న కొబ్బరిలో 80 శాతం కాయ రూపంలో నేరుగా ఎగుమతి అవుతుంది. గతంలో స్థానికంగా ఎండు కొబ్బరి తయారీ (కొత్త కొబ్బరి, మిల్లింగ్ కోప్రా) ఉత్పత్తి చేసేవారు. తరువాత కాలంలో నల్లి తెగులు, తెల్లదోమ వంటి కారణాలతో దిగుబడి లేకపోవడంతోపాటు కాయ సైజు తగ్గిపోయింది. అప్పటి నుంచి స్థానిక ఎండు కొబ్బరికి ఉత్తరాది రాష్ట్రాల్లో డిమాండ్ తగ్గింది. దీంతో స్థానిక వ్యాపారులు, రైతులు ఎండు కొబ్బరి తయారీని పూర్తిగా నిలిపివేశారు. కేవలం ఆలయాల వద్ద భక్తులు కొట్టే కొబ్బరి చిప్పల నుంచి మాత్రమే ఎండు కొబ్బరి తయారు చేస్తున్నారు. అది కూడా చాలా తక్కువ మొత్తంలోనే. ఇది ఉమ్మడి గోదావరి జిల్లాల్లో రోజుకు టన్ను కూడా ఉండదని రైతులు చెబుతున్నారు.

కొనుగోలు చేయకే ఇబ్బంది

కొబ్బరి ధర తగ్గినప్పుడు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (నాఫెడ్) ద్వారా ఎండు కొబ్బరి మిల్లింగ్ కోప్రాను కొనుగోలు చేస్తూ ఉంటారు. ఇక్కడ కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు కొంటారు. ప్రస్తుత కొనుగోలు ధర క్వింటాలు రూ.11,160. ఇదే సమయంలో అంబాజీపేట మార్కెట్‌లో ధర రూ.9,500 మాత్రమే ఉంది. నాఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తారనే నమ్మకం ఉంటే ఎండు కొబ్బరి ధర బహిరంగ మార్కెట్‌లో పెరగాల్సి ఉన్నా కదలిక లేకుండా పోయింది. ఎండు కొబ్బరి తయారైతే ఆ ప్రభావం వల్ల పచ్చి, కురిడీ కొబ్బరి ధరలు సైతం పెరుగుతాయి. కానీ స్థానికంగా కొనుగోలు చేసే అవకాశం లేనందున కొబ్బరి ధరలు పెరగడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. స్థానికంగా మిల్లింగ్ కోప్రా తక్కువగా ఉండడం, పైగా నాఫెడ్ కొనుగోలు కోసం విధించిన నిబంధనలకు సరిపడే విధంగా ఉత్పత్తి జరగకపోవడంతో 2020–21, 2021–22లో కేంద్రాలు ఏర్పాటు చేసినా కొనుగోలు జరగలేదు. కానీ గత ఏడాది మాత్రం ఏకంగా 40,359 క్వింటాళ్ల కొబ్బరి కొనుగోలు చేశారు. రైతులు ఇక్కడ కొబ్బరి నేరుగా విక్రయించే అవకాశం లేదు. ఈ నిబంధనలకు అనుగుణంగా స్థానికంగా కొబ్బరి ఉత్పత్తి చాలా తక్కువ ఉంది. స్థానికంగా ఎండు కొబ్బరిని ఉత్పత్తి చేయడంతోపాటు నాఫెడ్‌లో కొనుగోలు చేస్తేనే మిగిలిన కొబ్బరి ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశముంది. ఇది జరగాలంటే స్థానిక ఉత్పత్తులను నాఫెడ్ కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలి. ఇక్కడి వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నాఫెడ్ నిబంధనలను సడలించాలని రైతులు కోరుతున్నారు.

రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే..

సంక్షోభంలో ఉన్న కొబ్బరి రైతులను ఆదుకునేందుకు 8న నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని అంబాజీపేట మార్కెట్ యార్డు ఆవరణలో ప్రారంభిస్తాం. కొబ్బరి విక్రయించే రైతులు తమ రిజిస్ట్రేషన్లను ఆర్బీకేల్లో గత నెల 19 నుంచే చేసుకున్నారు. వారి నుంచి మాత్రమే కొబ్బరిని కొనుగోలు చేస్తాం. నాఫెడ్ కొనుగోలు కేంద్రాల్లో బాల్‌కోప్రా క్వింటాలుకు రూ.12 వేలు, మిల్లింగ్ కోప్రాను రూ.11,160గా ధర నిర్ణయించాం. నెలలో ఎకరానికి రెండు బస్తాల కొబ్బరిని అనుమతిస్తాం. ఈ కొనుగోలు కేంద్రం సెప్టెంబర్ వరకూ కొనసాగిస్తాం. అనంతరం అధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ ఉంటుంది. నాఫెడ్ కేంద్రం ప్రారంభానికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, నాఫెడ్, ఆయిల్ ఫెడ్ అధికారులు హాజరవుతారు.

– యు.సుధాకరరావు, ఆయిల్ ఫెడ్ మేనేజర్, గణపతి వీరరాఘవులు, కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్

న్యూస్‌రీల్

అప్పనపల్లి.. భక్తులతో శోభిల్లి

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి ఆలయానికి శనివారం భారీగా భక్తులు తరలి వచ్చారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువు దీరిన ఆ స్వామి దివ్య మంగళ స్వరూపాన్ని వీక్షించి తన్మయత్వం చెందారు. ఉదయాన్నే పవిత్ర వైనతేయ గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించారు. కొత్త గుడి చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి తమను చల్లగా చూడాలని స్వామి వారిని వేడుకున్నారు. ఆలయానికి వివిధ సేవల ద్వారా రూ.2,26,516 ఆదాయం లభించిందని ఆలయ ఈఓ గ్రంధి మాధవి తెలిపారు. 2,841 మంది భక్తులు దర్శించుకోగా, 2,175 మంది స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. కాకినాడకు చెందిన యింజరపు భాగ్యలక్ష్మి, దిగుమర్తి శ్రీనివాస్ రూ.10,116, దనకోట అనంతలక్ష్మి, అప్పలబత్తుల హేమంతేశ్వరి రూ.10,116, అమలాపురానికి చెందిన జీవీఎస్ నాగరాజా, సింధూరి దంపతులు రూ.11,100 విరాళంగా అందించారు.

మాజీ మంత్రి వేణుకు పరామర్శ



మాజీ మంత్రి వేణును పరామర్శిస్తున్న ముద్రగడ, ఎమ్మెల్యే జోగేశ్వరరావు

రామచంద్రపురం: మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణను పలువురు ప్రముఖులు పరామర్శించారు. వేణు మాతృమూర్తి సుభద్రమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన్ని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం, ఎస్ఆర్ఎంటీ అధినేత కంటిపూడి సారథి, పారిశ్రామిక వేత్త కొవ్వూరి తాతారెడ్డి, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యేలు పర్వత పూర్ణచంద్రప్రసాద్, చిర్ల జగ్గిరెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, నాయకులు పెట్టా శ్రీనివాసరావు, రవ్వా భూషణం, మండపేట, రామచంద్రపురం, కాకినాడ రూరల్, రాజమండ్రి రూరల్ నియోజకవర్గాలకు చెందిన పలువురు నేతలు పరామర్శించారు.

వేతన బకాయిలు విడుదల చేయాలి



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలుపుతున్న సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు

అమలాపురం రూరల్: జిల్లాలో రూ.70 కోట్ల ఉపాధి హామీ వేతన బకాయిలను తక్షణం విడుదల చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్‌ను ప్రజా సంఘాల బృందం కోరింది. కొత్తగా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌కుమార్‌ను సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం బకాయి సొమ్మును విడుదల చేయాలని సీపీఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు జి.దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు తాడి శ్రీరామ్మూర్తి కోరారు. నాయకులు పాలమూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పశుగణాభివృద్ధికి చర్యలు



ఆలమూరులో పెంపుడు జంతువుకు టీకా వేస్తున్న పశుసంవర్ధక అధికారి వెంకట్రావు

ఆలమూరు: జిల్లాలో పశుగణాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కె.వెంకట్రావు తెలిపారు. శనివారం ఆలమూరు ఏడీఏ కార్యాలయంలో ఏడీ ఎల్.అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన జూనోసిస్ దినోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పశువుల్లో ఆడ సంతాన ఉత్పత్తిని పెంచేందుకు ప్రత్యేక సెమన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. పశువులకు ఈ సిరమ్‌ను అందించడం ద్వారా 90 శాతం మేర ఆడ పశు దూడలు పుట్టే అవకాశం ఉందన్నారు. రూ.1500 విలువైన ఈ సిరమ్‌ను రూ.500 అందజేస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక టీకాల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో 52 వేల గొర్రెల ఉండగా, 44 వేల గొర్రెలకు చిటికె వ్యాధి నివారణ టీకాలను అందజేశామన్నారు. గాలికుంటు, గొంతు వాపు వ్యాధుల అనంతరం పరిసర ప్రాంతాల్లోని పెంపుడు జంతువులకు వ్యాధుల నివారణ టీకాలను వేశారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



అమలాపురంలో జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

అమలాపురం రూరల్: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అమలాపురంలోని జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం వద్ద యునైటెడ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది డిపోల ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొని, రోడ్డు ప్రమాదాల శిక్షల విషయంలో సమన్యాయం పాటిస్తున్న 2019 సర్క్యులర్‌ను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఆర్టీసీలో ప్రమాదాలకు కారణమవుతున్న డబుల్ డ్యూటీలను రద్దు చేసి డ్రైవర్ పోస్టుల భర్తీ చేపట్టాలని, ఈహెచ్ నుంచి మినహాయించి అన్‌లిమిటెడ్ రిఫరల్ వైద్యం కల్పించాలన్నారు. ఈ మేరకు జిల్లా ప్రజా రవాణా అధికారికి వినతి పత్రం అందజేశారు. సంఘ ప్రధాన కార్యదర్శి కేఎస్‌పీ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.గణపతి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే వైద్య సదుపాయం కల్పించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి బీఆర్‌కే కుమారి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఏఎస్ నారాయణ మాట్లాడుతూ ఓవర్ టైం డ్యూటీలను స్పెషల్ ఆఫ్ సర్వీసులుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

ముమ్మిడివరం: నేషనల్ మీన్స్ కం మెరిట్ పరీక్షలో ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆగస్టు 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.కమల కుమారి తెలిపారు. దీనికి 2023 డిసెంబర్‌లో జిల్లా వ్యాప్తంగా జరిగిన పరీక్షల్లో ఎంపికైన విద్యార్థులు అర్హులన్నారు. అలాగే 2020–21, 22 సంవత్సరాల్లో ఎంపికైన వారు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. 2023–24 విద్యా సంవత్సరం నుంచి నేషనల్ స్కాలర్‌షిప్ క్వార్టర్‌లో రిజిస్టర్ చేసుకునే విద్యార్థులకు తప్పనిసరిగా వన్‌టైం రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. అలాగే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న అన్ని కేటగిరీల ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు 15వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు.

పటిష్టంగా ఉచిత ఇసుక విధానం

- అధికారుల సమన్వయం అవసరం
- కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశం



జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం రూరల్: ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో సాగాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుంచి అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల్లో ఏడు ఇసుక నిల్వ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఆయాచోట్ల ఎంత ఇసుక అందుబాటులో ఉందో ఆదివారం లోపు అధికారులు తిరిగి అంచనా వేయాలన్నారు. ఈ స్టాక్ పాయింట్లను ప్రభుత్వ అధీనంలోకి తీసుకుని ఇన్‌చార్జులను నియమించాలన్నారు. వీటి వద్ద రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఉంటారన్నారు. ఉదయం ఆరు నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మాత్రమే ఇసుక సరఫరా చేస్తారని అన్నారు. ఆయాచోట్ల సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. వీటికి మండల తహసీల్దార్లు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారన్నారు. భవన నిర్మాణాలకు ఇసుక కావాల్సిన వారు సొంతంగా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇసుక తవ్వకం, లోడింగ్, రవాణా ఖర్చు, సీనరేజ్ ఫీజు మాత్రమే నామమాత్రంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తామన్నారు.

ఈ చార్జీలు ఎంత మొత్తంలో వసూలు చేస్తారో ఆదివారానికి నిర్ణయిస్తారన్నారు. ఈ మొత్తం నేరుగా జిల్లా, మండల పరిషత్‌లు, పంచాయతీలకు వెళ్తుందన్నారు. ఈ మొత్తాన్ని రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపులు తదితరాల అభివృద్ధికి వినియోగిస్తామన్నారు. ఇసుక నిల్వ కేంద్రాల వద్ద నామమాత్రపు రుసుం వివరాలను ప్రదర్శించాలని సూచించారు. రోజుకు ఒక వ్యక్తికి 20 మెట్రిక్ టన్నుల ఇసుకను మాత్రమే ఇస్తారన్నారు. జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్, జాయింట్ కలెక్టర్ నూపుర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, అడిషనల్ ఏఎస్పీ ఖాదర్ బాషా, రామచంద్రపురం, కొత్తపేట ఆర్డీఓలు ఎస్.సుధాసాగర్, జీవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తొలి రోజే పింఛన్ల పంపిణీ జరగాలి

సామాజిక భద్రత పింఛన్లను ప్రతి నెలా మొదటి రోజే నూటికి నూరు శాతం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి జిల్లాలోని ఎంపీడీఓలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం పెంచిన పింఛన్ల పంపిణీని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు చేపట్టారని, ఇందులో ఏమైనా సమస్యలు తలెత్తాయా అనే విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలువురు ఎంపీడీఓలు మాట్లాడుతూ కొందరు లబ్ధిదారులు సొంతూరులో లేకపోవడంతో నూరు శాతం పంపిణీలో జాప్యం జరిగిందన్నారు. లబ్ధిదారులు ప్రతి నెలా ఒకటి, రెండు తేదీల్లో తప్పనిసరిగా ఇంటి వద్ద ఉండేలా అవగాహన పెంపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.

మహాప్రసాదం స్వామీ



సత్యదేవుని నూతన నమూనా ఆలయం వద్ద ప్రసాదం కౌంటర్



గత మార్చి 16న ప్రసాద విక్రయాలు లాంఛనంగా ప్రారంభించిన నాటి దేవదాయ మంత్రి సత్యనారాయణ

- ఆషాఢం ఆరంభం
- లోవకు పెరగనున్న భక్తుల తాకిడి
- సత్యదేవుని ప్రసాదానికి రానున్న గిరాకీ
- ఆదివారాల్లో లక్ష ప్యాకెట్ల వరకూ విక్రయాలు!
- తొలి పావంచా, పాత, కొత్త నమూనా ఆలయాల వద్ద అమ్మకాలు
- అన్నవరం దేవస్థానానికి రూ.కోటి ఆదాయం వచ్చే అవకాశం



అన్నవరం: ఆషాఢ మాసం ప్రారంభమైంది. ఈ మాసమంతా జగన్మాత దర్శనాలకు, పూజలకు భక్తులు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంటారు. సమస్త జీవరాశికీ క్షుద్బాధను తీరుస్తున్న ఆ తల్లిని ఆదివారాలు, ఇతర ముఖ్య పర్వదినాల్లో రకరకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించి తమ భక్తిని చాటుకుంటారు. ఆ జగజ్జనని వెలసిన క్షేత్రాల్లో తుని మండలం లోవ కొత్తూరులోని తలుపులమ్మ అమ్మవారి ఆలయం ఉమ్మడి తూర్పు గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎంతో ప్రసిద్ధి చెందింది. ఆషాఢ మాసం ప్రారంభమైందంటే చాలు.. ఇక్కడికి వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వస్తుంటారు. పలువురు కార్లు, వ్యాన్లు, ఇతర వాహనాల్లో కూడా ఆ తల్లిని దర్శించుకుంటారు. ఏటా ఆషాఢంలో తలుపులమ్మ అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తున్న భక్తులతో అటు లోవ దేవస్థానానికి దండిగా ఆదాయం వస్తుండగా.. ఇటు అన్నవరం దేవస్థానానికి కూడా కాసుల వర్షం కురుస్తోంది.

ఆషాఢంలోనే ఎందుకంటే..

అన్నవరం దేవస్థానానికి ఆషాఢంలో అధికంగా ఆదాయం రావడానికి సత్యదేవుని ఆలయానికి వచ్చే భక్తులే కారణమని అనుకుంటే పొరపాటే. వాస్తవానికి ఆషాఢంలో ఏకాదశి, పౌర్ణమి వంటి పర్వదినాలు, శని, ఆదివారాలు మినహా సత్యదేవుని ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య తక్కువగా ఉంటుంది. కానీ, తలుపులమ్మ తల్లి దర్శనానికి మాత్రం రాజమహేంద్రవరం, కాకినాడతో పాటు కోనసీమ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు వెళ్తుంటారు. వీరందరూ మధ్యాహ్నం రెండు గంటల నుంచి తిరుగు ప్రయాణమై, అన్నవరం మీదుగా స్వస్థలాలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో చాలా మంది అన్నవరంలో తప్పనిసరిగా ఆగి, సత్యదేవుని ప్రసాదాలు కొనుగోలు చేస్తుంటారు. దీంతో అన్నవరం దేవస్థానానికి ఆషాఢంలో పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతోంది.

ఆ రోజుల్లో అధికం

తలుపులమ్మ అమ్మవారి దర్శనానికి ఆది, మంగళ, గురు, శుక్రవారాల్లో భక్తులు అధికంగా వెళ్తుంటారు. ఒక్క ఆదివారం నాడే సుమారు 50 వేల నుంచి లక్ష మంది వరకూ భక్తులు లోవ దేవస్థానానికి వెళ్తారు. వారిలో అధిక శాతం మంది తిరుగు ప్రయాణంలో సత్యదేవుని ప్రసాదాలు కొనుగోలు చేస్తారు. ఒక్క ఆదివారం నాడే సుమారు 50 వేల నుంచి లక్ష ప్రసాదాల ప్యాకెట్ల విక్రయాలు జరుగుతాయి. ఒక్కో ప్రసాదం ప్యాకెట్ విలువ రూ.20. దీని ప్రకారం ఆషాఢ మాసంలో నాలుగు ఆదివారాలు కలిపితే సుమారు రూ.60 లక్షల ఆదాయం సమకూరే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మిగిలిన రోజుల్లో ప్రసాద విక్రయాల ద్వారా మరో రూ.40 లక్షలు వచ్చే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

భక్తుల రద్దీని తట్టుకునేలా..

- స్వామివారి ప్రసాదానికి డిమాండ్ పెరగనున్న నేపథ్యంలో అన్నవరం దేవస్థానం అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తోంది.
- అన్నవరం బైపాస్ రోడ్డు వద్ద ఉన్న స్వామివారి పాత నమూనా ఆలయం వద్ద, రత్నగిరి మెట్ల మార్గంలో తొలి పావంచా వద్ద ఉన్న ప్రసాద విక్రయ స్టాల్స్‌లో పెద్ద ఎత్తున ప్రసాదాలు విక్రయించేందుకు ఏర్పాట్లు చేశారు.
- రత్నగిరి తొలి పావంచా వద్ద, జాతీయ రహదారిపై విశాఖపట్నం వైపు వెళ్లే మార్గంలోని పాత నమూనా ఆలయం వద్ద అదనంగా మూడేసి చొప్పున కౌంటర్లు ఏర్పాటు చేశారు.
- జాతీయ రహదారిపై రాజమహేంద్రవరం వైపు వెళ్లే మార్గంలో నిర్మించిన కొత్త నమూనా ఆలయం వద్ద కూడా రెండు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ శనివారం నుంచి ప్రసాదాలు విక్రయిస్తున్నారు. ఇక్కడ ప్రసాదం విక్రయాలను గత మార్చి నెలలో అప్పటి దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ లాంఛనంగా ప్రారంభించారు. ఆ తరువాత ప్రసాదం విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసి, ప్రసాదం కౌంటర్‌లో క్యూ లైన్లు, ఇతర పెండింగ్ పనులు పూర్తి చేశారు.
- ఆదివారం నాడు భక్తులకు విక్రయించేందుకు గాను నమూనా ఆలయం కౌంటర్ వద్ద 20 వేలు, తొలి పావంచా కౌంటర్ వద్ద 30 వేలు, రత్నగిరి కౌంటర్ల వద్ద 30 వేలు, కొత్త నమూనా ఆలయం వద్ద 20 వేల చొప్పున మొత్తం లక్ష ప్రసాదం ప్యాకెట్లు అందుబాటులో ఉంచనున్నట్లు ఆ విభాగం అధికారులు తెలిపారు.
- ఈ కౌంటర్ల వద్ద అదనపు భద్రత కూడా కల్పించారు.

తలుపులమ్మ ఆషాఢ మాసోత్సవాలు ఆరంభం

తుని రూరల్: లోవ దేవస్థానంలో తలుపులమ్మ అమ్మవారి ఆషాఢ మాసోత్సవాలు ఆరంభమయ్యాయి. ప్రధానార్చకులు, వేద పండితులు అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆగస్టు ఐదో తేదీ వరకూ ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఆదివారం వివిధ రకాల మట్టిగాజులతో అలంకరించి, భక్తులకు దర్శనం కల్పిస్తామని ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్, లోవ దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెన్మెత్స విశ్వనాథరాజు తెలిపారు. అమ్మవారిని దర్శించేందుకు వివిధ జిల్లాల నుంచి ప్రత్యేక వాహనాల్లో వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాల్సిందిగా తుని రూరల్ సీఐ, ఎస్సైలను కోరామని చెప్పారు. దేవస్థానం నుంచి మరో 20 మంది ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందిని కూడా నియమించామన్నారు. కొండ పైన, దిగువన రెండు పోలీసు అవుట్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోనున్నామన్నారు. వాహనాల పార్కింగ్‌కు స్థలాలను సిద్ధం చేశామని చెప్పారు. అపరిశుభ్రత నెలకొనకుండా ప్రత్యేక పారిశుధ్య నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఐదు లక్షల లీటర్ల నీటి నిల్వలను అందుబాటులో ఉంచామని, అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాల్సిందిగా పీహెచ్‌సీ అధికారులను కోరామని వివరించారు. సమస్యలను గుర్తించి, అవసరమైన సదుపాయాలను రెండో ఆదివారం కల్పిస్తామని ఈఓ విశ్వనాథరాజు తెలిపారు.


రేబిస్ వ్యాక్సిన్ వేయించేందుకు పెంపుడు జంతువులతో..


దాని అల్లరి.. ఆమెకు మురిపెం

శునక షోయగం

జూలు విదిలిస్తూ.. చూడచక్కని రూపంతో ఆకర్షిస్తూ.. అమాయకంగా చూస్తూ.. గంభీరంగా కనిపిస్తూ.. ఇలా శునకాల ‘షో’యగం అద్భుతం. రాజమహేంద్రవరం ఏరియా పశు వైద్యశాల ఆవరణలో శనివారం పెంపుడు జంతువులు సందడి చేశాయి. ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా జిల్లా పశువైద్య, ఆరోగ్య శాఖలు, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జంతువులు, వాటి యజమానులు, **ఇతర సిబ్బందికి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఉచితంగా వేశారు. పెంపుడు జంతువులను లాలిస్తూ, బుజ్జగిస్తూ యజమానులు నిరీక్షించారు. ముఖ్యం**గా బుజ్జిబుజ్జి శునకాలు, పిల్లులు, గుర్రాలు ముచ్చటగొల్పాయి. యజమానులపై అవి ఎంతో ప్రేమ చూపుతూ, విధేయంగా మెలుగుతూ అలరించాయి.

– ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్)


బుల్లి యజమానితో చిట్టి శునకం


మెడ మీద ఎక్కి గారం చేస్తున్న పిల్లి

అధ్యాపక పోస్టుల భర్తీకి 9న ఇంటర్వ్యూలు

కాకినాడ రూరల్: వలసపాకలలోని కాకినాడ కేంద్రీయ విద్యాలయలో ఒప్పంద ప్రాతిపదికన హిందీ అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ నెల 9వ తేదీ మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బి.శేఖర్ తెలిపారు. హిందీ సబ్జెట్‌లో డిగ్రీ, బీఈడీ చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గలవారు ఆ రోజు ఉదయం 9 గంటలకు కేంద్రీయ విద్యాలయకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ www.kakinada.kvs.ac.inలో చూడాలని అన్నారు.

రామచంద్రపురంలో 9న జాబ్ మేళా

అమలాపురం రూరల్: ప్రముఖ ప్రైవేట్ కంపెనీలో పనిచేయడానికి గాను రామచంద్రపురం సిద్ధార్థ ఐటీఐలో ఈ నెల 9న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వసంతలక్ష్మి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి ఈ మేళా జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి, ఐటీఐ, ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 81218 38392 ఫోన్ నంబరులో సంప్రదించాలని ఆమె కోరారు.

పదొండయ్ సాగుకు...

- అధిక లాభాలకు ఆస్కారం
- ప్రభుత్వ రాయితీలూ పొందవచ్చు
- జిల్లాలో 500 ఎకరాల్లో సాగు

రాయవరం: కాస్త భిన్నంగా సాగితే విజయమే.. సాగులో ప్రత్యామ్నాయ విధానాలతో సిరులే.. సంప్రదాయంగా పండించే వరికి బదులు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారిస్తే లాభాలే.. ఇప్పటికే కొందరు రైతులు దొండ సాగు వైపు మళ్లుతున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో దొండ సాగును ఇటీవల కాలంలో అధిక శాతం రైతులు చేపడుతున్నారు. ప్రధానంగా ఆత్రేయపురం, పి.గన్నవరం, రావులపాలెం, ఆలమూరు, కె.గంగవరం, రాయవరం, కొత్తపేట, అయినవిల్లి తదితర మండలాల్లో ఈ సాగు ఊపందుకుంది. తీగజాతి రకానికి చెందిన దొండ సాగు అధిక లాభాలు తెచ్చిపెడుతోంది. ఒకసారి దొండ పంట వేస్తే మూడేళ్ల పాటు దిగుబడులు వస్తాయి. మొదట్లో పెట్టుబడులు ఎక్కువైనా దిగుబడులు బాగా రావడంతో రైతులు లాభాలను ఆర్జిస్తున్నారు. ఈ సాగు లాభదాయకంగా ఉండడంతో ఇటీవల కాలంలో కూరగాయలు సాగు చేసే రైతులు దొండ వైపు మక్కువ చూపుతున్నారు.



కోతకు వచ్చిన దొండ పాదులు

జాగ్రత్తలు అవసరం

- దొండ పాదుకు చెందిన తీగను కట్ చేసి లావుగా ఉన్న తీగను మొక్కగా నాటాలి. కణుపునకు కొద్దిగా కింద భాగంలో ఏటవాలుగా కట్ చేసి నాటాలి.
- ఈ పాదు నాటే సమయంలో పెంట ఎరువు, వర్మీ కంపోస్ట్ వంటి ఎరువులతో పాటు 250 నుంచి 500 గ్రాముల వేప పిండిని (వేప చెక్క) మొక్క అడుగు భాగంలోని మట్టిలో బాగా కలియబెట్టాలి.
- మొక్క నాటిన వెంటనే నీరు పెట్టి, మొక్క మొదలు చుట్టూ ఎండు గడ్డిని పరిచి నీరు చల్లుతుండాలి. చిగురు పట్టే దశలో ఎండు గడ్డిని తీసివేయాలి.
- మొక్క పెరుగుదల దశలో వైరస్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. ఈ పాదులతో పాటు గడ్డి పెరగకుండా చూసుకోవాలి. గడ్డి పెరిగితే దొండకు హాని చేసే పురుగులు, కీటకాలు పాదులకు హాని చేస్తాయి.



- ఎండిపోయిన ఆకులను ఎప్పటికప్పుడు తీసివేసి 5 శాతం యూరియా ద్రావణాన్ని మొక్కపై స్ప్రే చేయాలి. ఎండలు అధికంగా ఉండే సమయంలో ఏ మాత్రం యూరియా ద్రావణం మోతాదు ఎక్కువైతే మొక్కల ఆకులు మాడిపోతాయి.
- పది లీటర్ల నీటికి 50 గ్రాముల యూరియాను కలిపి దానిని మొక్కల ఆకులపై స్ప్రే చేయాలి. ఆకుల పైభాగం, కింద భాగం తడిచేలా స్ప్రే చేయాలి.

దిగుబడి.. ఆదాయం

ఎకరం చేనులో 1,200 నుంచి 1,400 వరకూ దొండ పాదు మొక్కలు నాటుకోవచ్చు. ఈ పాదులకు ఎకరానికి రూ. లక్ష వరకూ ఖర్చవుతుంది. ఎకరానికి సీజన్‌లో 10 టన్నుల వరకూ దిగుబడి వస్తుంది. ఎకరాకు సుమారు రూ. 50 వేల వరకూ నికర ఆదాయం వచ్చే అవకాశముంది. అందుకే అంతా ఈ సాగు చేపడుతున్నారు.

రాయితీలు ఎలా అంటే..

ఉద్యాన శాఖ ద్వారా దొండ సాగుకు రాయితీలు ఇస్తున్నారు. ఈ సాగుకు పందిరి అవసరం. హైబ్రీడ్ వెజిటబుల్ కల్టివేషన్‌లో భాగంగా కర్ర పందిరికి ఎకరాకు రూ.8 వేల రాయితీ ఇస్తున్నారు. గరిష్ఠంగా ఒక రైతుకు 2.5 ఎకరాల వరకూ రాయితీకి అర్హత ఉంటుంది. సిమెంట్ స్తంభాలతో వేసుకునే శాశ్వత పందిరి స్కీమ్‌లో భాగంగా ఎకరాకు రూ.లక్ష వరకూ ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. ఒక రైతుకు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకూ రాయితీ పొందవచ్చు.

సాగు లాభదాయకం



దొండ పాదుల సాగు లాభదాయకంగా ఉంటుంది. మొదట్లో పెట్టుబడులు అధికంగా ఉన్నా లాభాలు ఆర్జించవచ్చు. ఉద్యాన శాఖ తీగ జాతి పంటలకు రాయితీలు అందిస్తుంది. రైతులు వీటిని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలి.

–జి.కోటేశ్వరరావు, ఉద్యాన అధికారి, కొత్తపేట

సద్వినియోగం చేసుకోండి



రైతులు కూరగాయల సాగుపై కూడా ఆసక్తి చూపించాలి. ముఖ్యంగా తీగజాతి పంటలు వేస్తే లాభసాటిగా ఉంటుంది. అధిక దిగుబడులకు ఆస్కారముంది. ప్రభుత్వం తీగజాతి పంటలకు రాయితీలు ఇస్తుంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

–ఎం.అనూష, ఉద్యాన అధికారి, రామచంద్రపురం

సహకార ఆర్థిక సమృద్ధికి కసరత్తు

- సంఘాల సిబ్బందికి శిక్షణ తరగతులు
- ఎన్‌సీసీటీ స్టేట్ నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్



అమలాపురం టౌన్: సహకార సంఘాల ద్వారా ఆర్థిక సమృద్ధిని సాధించే దిశగా నేషనల్ కౌన్సిల్ ఫర్ కో ఆపరేటివ్ ట్రెయినింగ్ (ఎన్‌సీసీటీ) కసరత్తు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్ విభాగం ఆ దిశగా సహకార సంఘాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ఓ ప్రణాళిక తీసుకు వచ్చింది. కామన్ సర్వీసెస్ సెంటర్ (సీఎస్‌సీ) పోర్టల్ ద్వారా అవగాహన కల్పిస్తోంది. ఈ విషయాలను ఎన్‌సీసీటీ స్టేట్ నోడల్ ఆఫీసర్, కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్‌టీ శ్రీనివాస్ తెలిపారు. ఎన్‌సీసీటీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సహకార శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ వరకూ రాష్ట్రంలోని 1858 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికను అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇందులో భాగంగా ఈ నెల 8, 9 తేదీల్లో కోనసీమ జిల్లాలోని 177 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సిబ్బందికి అమలాపురంలో కామన్ సర్వీస్ సెంటర్ విధానంపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ సంఘాలను మల్టీ పర్పస్ సహకార సంఘాలుగా మలిచి పూర్తి స్థాయి కంప్యూటీకరణతో పని చేయించాలనేదే అంతిమ లక్ష్యమన్నారు. ఈ సీఎస్‌సీ పోర్టల్ ద్వారా 300 రకాల సేవలను సహకార సభ్యులు, ప్రజలకు అందించేందుకు వీలుంటుందని తెలిపారు. అమలాపురంలో ఈ నెల 8, 9 తేదీల్లో వ్యవసాయ సహకార సంఘాల సిబ్బందికి జరిగే శిక్షణా తరగతులను వారు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్‌కు దరఖాస్తులు

కొత్తపేట: ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒప్పంద అధ్యాపకులను రెన్యువల్ చేయడానికి దరఖాస్తులు కోరుతున్నట్లు కొత్తపేట వీకేవీ ప్రభుత్వ ఐడెంటిఫైడ్ (ఐడీ) డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పెద్దిరాజు తెలిపారు. శనివారం స్థానిక కళాశాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కోనసీమ పరిధిలోని ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒప్పంద ప్రాతిపదికన ఈ ఏడాది ఏప్రిల్ 30 నాటికి అధ్యాపకులుగా పనిచేస్తున్న వారు ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులను సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేయాలని సూచించారు. ఆ దరఖాస్తులను ఈ నెల 11వ తేదీకి కొత్తపేట ఐడీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్న తనకు సమర్పించాలన్నారు. 15న జిల్లా సెలక్షన్ కమిటీ సమక్షంలో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు. రెన్యువల్ అయిన ఒప్పంద అధ్యాపకులు 16న అగ్రిమెంట్ చేసుకోవాలన్నారు.

శనైశ్చరునికి ప్రత్యేక తైలాభిషేకాలు

కొత్తపేట: శనిదోష నివారణకు ప్రసిద్ధి చెందిన మందపల్లి ఉమామందేశ్వర (శనైశ్చర) స్వామివారిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, తైలాభిషేకాలు చేయించుకున్నారు. శనికి ప్రీతికరమైన శనివారం పురస్కరించుకుని దేవదాయ- ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, దేవస్థానం ఈఓ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో భక్తుల పూజలకు ఏర్పాట్లు చేశారు. ముందుగా ప్రాతఃకాల సమయంలో ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసిన అనంతరం భక్తుల దర్శనానికి అనుమతించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా భక్తుల పూజలు, తైలాభిషేకాల టిక్కెట్ల ద్వారా దేవస్థానానికి రూ.1,64,815, అన్నప్రసాదం విరాళాలుగా రూ.52,476 సమకూరిందని ఈఓ వివరించారు.

నిత్య నిర్మలా గోవిందా..


ప్రత్యేక అలంకరణలో శ్రీవేంకటేశ్వర స్వామి


ఆలయం వద్ద భక్తుల కోలాహలం

- వాడపల్లి క్షేత్రంలో ఆధ్యాత్మిక పరవళ్లు
- ఒక్కరోజే ఆలయానికి రూ.39.01 లక్షల ఆదాయం

ఆత్రేయపురం: గోవింద హరి గోవింద నామస్మరణతో కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి క్షేత్రం మార్మోగింది. శనివారం ఆ స్వామివారిని కొలిచి భక్తజనం తరించింది. ఉదయం స్వామివారిని ప్రత్యేక పండ్లు, పుష్పాలతో అర్చకులు అలంకరించారు. ఆలయ ఆవరణలో వేంచేసియున్న వేంకటేశ్వర స్వామిని, క్షేత్ర పాలకులు అన్నపూర్ణా సమేత విశ్వేశ్వర స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఏడు వారాల నోము ఆచరించే భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. ఈ ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈఓ భూపతిరాజు కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది పర్యవేక్షించారు. స్వామివారి ప్రత్యేక దర్శనం, అన్న ప్రసాద విరాళాలు, వివిధ సేవలు, లడ్డూ ప్రసాదం విక్రయాలు, ఆన్‌లైన్ సేవల ద్వారా సుమారు రూ.39,01,965 ఆదాయం సమకూరింది. ఆలయం వద్ద ఏర్పాటైన అన్నసమారాధనలో వేలాది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

క్షుద్రపూజల కలకలం


క్షుద్రపూజలు జరిగినట్లు భావిస్తున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అన్నీ వదంతులే: ఎస్సై రమేష్‌బాబు

తుని రూరల్: తుని మండలం వెలమ కొత్తూరు, లోవకొత్తూరు గ్రామాల సమీపంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేస్తున్నారన్న వదంతులు రావడంతో కలకలం రేగింది. ఈ విషయాన్ని స్థానికులు తెలపడంతో ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించామని రూరల్ ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. తలుపులమ్మ తల్లి లోవ దేవస్థానికి వెళ్లే మార్గం పక్కన పోలవరం కాలువ వద్ద సంచార జాతులకు చెందిన కొంతమంది దున్నపోతును అమ్మవారికి బలి ఇచ్చినట్లు తెలుస్తుందన్నారు. ఆదివారం అమావాస్య రోజు పూజ జరుగుతుండటాన్ని చూసిన ఓ వ్యక్తి ఏంటని ప్రశ్నించగా, అతడిపై దాడి చేశారన్నారు. దాంతో క్షుద్రపూజలు చేస్తున్నారని అనుమానించి ఆ వ్యక్తి గ్రామస్తులకు విషయాన్ని చెప్పాడన్నారు. గ్రామస్తులంతా వచ్చి పూజలు చేస్తున్న సంచార జాతుల వ్యక్తులపై దాడికి పాల్పడ్డారన్నారు. దీంతో పూజలు చేసిన వ్యక్తులు పరారయ్యారన్నారు. ఈ సంఘటనలో గ్రామస్తులకు, సంచార జాతుల వ్యక్తులకు స్వల్ప గాయాలైనట్టు ఎస్సై వివరించారు. క్షుద్ర పూజలు చేశారన్నది వదంతులేనని స్పష్టం చేశారు. ఇటువంటివి ఎవరూ నమ్మవద్దన్నారు. క్షుద్రపూజలు కాదని వారి సంప్రదాయంలో అమ్మవారికి మొక్కు తీర్చుకున్నట్లు ఎస్సై వివరించారు.

గోదావరిలో దూకి వివాహిత ఆత్మహత్యాయత్నం

యానాం: యానాం గౌతమీ గోదావరి బాలయోగి వారధి పైనుంచి ఓ వివాహిత గోదావరిలో దూకి ఆత్మహత్యా యత్నానికి ఒడిగట్టింది. ఐ.పోలవరం మండలం కేశనకుర్రు గ్రామానికి చెందిన గుత్తుల పద్మకుమారి శనివారం బాలయోగి వారధి నుంచి దూకేసింది. ఈ నేపథ్యంలో అక్కడే పర్యాటక బోటు నిర్వహించే సీగల్స్ సంస్థ సిబ్బంది సకాలంలో స్పందించి ఆమెను రక్షించారు. హుటాహుటిన యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై యానాం పోలీసులు విచారణ చేస్తున్నారు.


మహిళను రక్షించి ఒడ్డుకు తీసుకు వస్తున్న సీగల్స్ సిబ్బంది

రేబిస్‌తో కార్మిక నాయకుడి మృతి


తణుకురాజు (ఫైల్)

తాళ్లరేవు: ప్రపంచ జునోసిస్ డే రోజునే ప్రాణాంతక రేబిస్ వ్యాధితో ఓ కార్మిక నాయకుడు మృతి చెందిన ఘటన తాళ్లరేవులో విషాదాన్ని మిగిల్చింది. స్థానిక జెల్లావారిపేటకు చెందిన వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు మందనక్క తణుకురాజును నెల రోజుల కిందట పిచ్చికుక్క కరిచింది. కుక్కకాటుకు వైద్యం చేయించుకున్నాడు. అయితే రెండు రోజుల కిందట అతనికి రేబిస్ సోకినట్లు వైద్యులు తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.

తణుకురాజు మృతికి వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి టేకుమూడి ఈశ్వరరావు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లు రాజబాబు, పలు సంఘాల నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ MSR Developers కొరకు తెలంగాణ/ఆంధ్రాల్లో మార్కెటింగ్ సిబ్బంది కావలెను & మీరు ఉన్న ఏరియాల్లోనే లేఅవుట్ వెంచర్ ఫాం ల్యాండ్ పార్ట్‌నర్స్ కావలెను.ఫోన్: 8499940666 [H-189681]

PROPERTY LEASE

■ ప్రముఖ విద్యాసంస్థకు చెందిన Cafeteria లీజుకు ఇవ్వబడును. వివరాలకు ఫోన్: 9490484418 [HA-02330]

GODOWN FOR SALE

■ కాకినాడలో 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 8000 చ॥ అ॥ మొత్తం లేదా విడిగా (4x365 చ॥గ॥లు), నెలకు 1,00,000 (లక్ష) పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకమునకు కలదు. ✆ : 99493 43008 [R-1974]

FLAT FOR SALE

■ 1BHK (16L) & 2BHK (36L) ఈస్ట్ ఫ్లాట్స్ అమ్మకం కొత్తగ నిర్మించే మా అపార్ట్మెంట్ లో అడ్వాన్స్ బుకింగ్ లిఫ్ట్, కార్‌పార్కింగ్ కలదు. Opp.విల్లాస్ పార్క్, లాలాచెరువు హైవే రోడ్. ✆ : 95733 53388 [R-1609]

■ RJY, V.L.Puram 3BHK Deluxe E/F Flats for sale 1510 Sft. ready to occupy lift & car parking available contact. ✆ : 99088 71143 [R-6811]

HOUSE FOR SALE

■ కాకినాడ ఇంద్రపాలెం, తారకరామానగర్‌లో డో.నెం. 2-203/1 వెస్ట్ ఫేసింగ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ 121.20 గజాల్లో 2 బెడ్ రూమ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. Negotiable ✆ : 9000 525 606 [R-1971]

LAND FOR SALE

■ 3 Cents East Facing Land For Sale in Housing Board Colony, Erravanthena, Amalapuram, Contact: 7993833919 [HA-2513]

■ 2 Acres, Survey No. 77/1 Yarukunaidupalem, between Lankelapalem to Subbavaram Road (NH-16 connectivity 1.5 km) 60ft Road Side, 1st bid. Cont : 90196 39063 [V- 786894]

PLOT FOR SALE

■ RJY, AVA రోడ్డు చివర పోలీస్ క్వార్టర్స్ వెనుక రూపానగర్ 30 అ॥ రోడ్డు W/F 150 చ॥గ॥ LRS కట్టిన ఇళ్ళ మధ్యలో తక్షణం ఇంటి నిర్మాణమునకు క్లియర్ సేలేబిల్. చ॥గ॥ 21 వేలు. ✆ : 86396 71046 [R-545]

■ విజయవాడ: 4,000/- గజం, రాజధానిగా అభివృద్ధి చెందుతూ, ఔటర్ రింగ్ రోడ్, 4 లైన్ల రోడ్‌కి అతి దగ్గరలో స్థలములు అమ్మకమునకు కలవు. ✆ : 93985 76997 [R-1972]

■ కాకినాడ వెంకట్‌నగర్‌లో వెస్ట్‌ఫేసింగ్ 500 గజాలు స్థలం, రామేశ్వరం కొత్తూరులో ఈస్ట్ ఫేసింగ్ బిల్డింగ్, కత్తిపూడి హైవేని చేర్చి భూమి అమ్మకం.✆ : 95500 58067 [R-1973]

■ కేవలం 7.5 లక్షలకే 25 సెంట్లు భూమి, 100 ఎర్రచందనం మొక్కలతో కలిపి రి॥ చేయబడును. మీ పిల్లల భవిష్యత్తుకు అధిక భరోసా ఎర్రచందనం సాగుబడితే మార్గం. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం. ఫోన్: 96661 66407, 96031 84207 [V- 2619]

■ రాజమండ్రి ఎయిర్‌పోర్ట్‌కి దగ్గరలో బుచ్చింపేట దగ్గర Open Plots అమ్మకానికి కలవు. రుడా నార్మ్స్‌తో గజం కేవలం 6,000/- సెల్: 9059091156 [C-800308]

■ Amalapuram - Commercial Plot 44 Cents for Sale in Prime Location. Suitable for Hospitals, Apartments. Out Rate Only. Cell: 733 722 6777 [C-800297]

■ మన ఏలేశ్వరంలో DTCP అప్రూవల్‌తో గజం కేవలం 7499/- మాత్రమే. అన్ని వసతులతో ఇల్లు, షాపులు, స్కూల్స్ కట్టుకొనుటకు కమర్షియల్ ప్లాట్స్.100% లోన్స్ కలవు. Ph: 99599 12500. [N-755463]

TO-LET

■ రాజమండ్రి Opp.RTC Complex SVG మార్కెట్‌లో షాపులు, గొడౌనులు అదెకు కలవు. ఒక్కొక్క షాపు 1200 చ.అ. రిటైల్ & హోల్‌సేల్ వ్యాపారములకు అనువైనవి సంప్ర: సెల్: 9391882257 బాల భాస్కర్ [C-800312]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6817]

MACHINARY SALE

■ RAYMOND 5 Roller & 3 Roller Mill Good Condition For Sale. Sri Devi Minerals. Contact: 9790798855 / 8667519845 [IA-9523]

GROUNTING WORKS

■ గ్రౌంటింగ్ వర్క్స్ : శ్లాబులు, వాటర్ ట్యాంకులు, బాత్‌రూమ్ లీకేజీలు, గోడ బెమాయింపులు, గోడ పగుళ్ళు మొదలగునవి కెమికల్స్‌తో 100% గ్యారంటీతో గ్రౌంటింగ్ చేయబడును. M.S. గ్రౌంటింగ్ వర్క్స్, డైరీ ఫారం సెంటర్, కాకినాడ సెల్: 83748 47738 [R-2168]

BUSINESS OFFER

■ కాకినాడలో ఫుడ్ పాయింట్ లీజుకి ఇవ్వబడును. అగ్రిమెంట్ ఉంటుంది. (లేదా) ఇన్వెస్ట్మెంట్ పార్టనర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. ఫోన్: 95355 24005 [V- 12306]

చెరువులు లీజుకు ఇవ్వబడును
కాకినాడకు దగ్గరలో పటవల గ్రామం వద్ద 20 ఎకరాల చెరువులు లీజుకు ఇవ్వబడును.
Contact: 96529 00003

Wanted

■ Wanted Teachers : Hihg School English (02) and P.E.T (02) Part time or full time. Cont Imdtly: GTLC EM School, Rajahmundry. ✆ : 85007 37977, 98497 02543 [R-6785]

■ ప్రముఖ, ప్రసిద్ధి గాంచిన కంపెనీలో Team Leaders గా అమలాపురం ఏరియాలో పనిచేయుటకు Male/Female కావలెను. qualification : Inter above ✆ : 94403 51657 [R-1151697]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9948666206,9573633520. [M-1185263]

■ రిటైర్డ్ Govt ఇంజినీర్ - హైదరాబాదుకు ఏ బాదరాబందీ లేని (BC,OC) ఇంట్లో ఉంటూ వంట, ఇంటి పని చేయుటకు మహిళ కావలెను. డైరెక్ట్‌గా సంప్రదించండి. ఫోన్: 8179713792 [HA-350]

■ కస్టబ్లెస్ట్రీ కాదుVIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం. HYD. 7995365999 [HA-339]

■ హాస్టల్‌లో వంట చేయడానికి 10 సం॥ అనుభవం గల ఫ్యామిలీ కావలెను మరియు సూపర్ వైజర్ కావలెను & సర్వింగ్ బాయ్స్ కూడా కావలెను.రూమ్+ఫుడ్ ఫ్రీ. సంప్ర: 9949633117 [H-796242]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పని చేయుటకు లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. 9391036931, 9246585901 [HA-13695]

■ విజయవాడలో NRI ల / సంపన్నుల ఇళ్ళ వద్దే వుండి పెద్దవారిని / బెడ్ పేషంట్స్‌లని చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F ఆయాలు, నర్సులు కావలెను. వ+భో+జీతం ✆ 91608 35559, 98850 25559 [B-133]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 95026 15217 [M-1185241]

■ శ్రీ సాయి హోం వర్కర్స్: వంట మనుషులు, నర్సులు కావలెను. ఎవరికైనా పని కావాలన్నా, ఇవ్వాలన్నా సంప్రదించండి. విజయవాడ. ✆ 88971 83599, 91338 97455 [B-1248944]

■ శ్రీ NRKA టెక్స్‌టైల్స్ రాజమండ్రిలో పని చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. డ్యూటీ 8 గం॥ జీతం: 7500 నుండి 12000 వరకు & PF, ESI, ఉచిత వసతి, సబ్సిడీ భోజనం ఏర్పాటు సంప్ర॥ లాలాచెర్వు జంక్షన్. ✆ : 85009 91230 [R -540]

■ హోండా టూ వీలర్స్ సర్వీస్ గురించి Explain చేసే B.Tech., అభ్యర్థులు కావలెను. జీతము 15000/- నుండి 20,000/- వరకు Cont: శ్రీదేవి హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. ✆ : 94909 98888 [R-35]

■ TV, Washing Machine, Air Conditioner, Refrigerator ఇన్‌స్టాలేషన్ టెక్నీషియన్/సర్వీస్ ఇంజనీర్స్ కావలెను. JEEVES కన్స్యూమర్ సర్వీస్ Pvt Ltd (Flipkart Company) వారికి తూ.గో.జిల్లా రాజమండ్రి, కాకినాడ, పిఠాపురం, మండపేట, అనపర్తి, తుని, గోకవరం, జగ్గంపేట, పనిచేయుటకు అర్హత : ITI, డిప్లొమా, (Freshers can also apply) కావలెను. జీతం +TA+DA+ఇన్సెంటివ్స్ Rs. 15000 - 20000 సంప్ర : SBI వీధి ఇన్నీసుపేట, రాజమండ్రి. 8884950366, 9494649977 [C-800313]

■ RK ఇంజనీరింగ్ కాలేజీలో వంట చేయుటకు వంట మాస్టర్స్ మరియు ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ వర్క్ చేయుటకు అనుభవం కలిగిన ఎలక్ట్రీషియన్స్ ప్లంబర్స్ వెంటనే కావలెను. మంచిజీతం + భోజనం + ఉచిత వసతి కల్పించబడును. సంప్ర: కేతనకొండ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. సెల్. 97014 73399 [G-120]

■ జీతం: రూ.12,000/- లు నుండి రూ.20,000/-లు, టెక్నికల్ స్టాఫ్ కావలెను. అర్హత: I.T.I., డిప్లొమో, B.Tech - మెకానికల్ / ఎలక్ట్రికల్ చేసిన అభ్యర్థులు, అనుభవం లేని వారికి ట్రైనింగ్ ఇవ్వబడును. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. ✆ : 81434 12349 [R-38]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140,
అమలాపురం- 9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట: సెల్ : 99516 02941, 08855-233559,
రామచంద్రపురం : సెల్ : 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010